



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 16 మార్చి 2025 6 పేజీలు




# నిధుల కొరత... పంచాయతీలు వెలవెల..




- ఇంచార్జిల పాలనలో ఇబ్బందులు
- ప్రత్యేకాధికారుల పాలనలో సమస్యలు తిష్ట

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పంచాయతీలకు నిధుల లేమితో కార్యదర్శులు లక్షల్లోపెట్టుబడులు పెడుతున్నారు. అయిన నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి.ఇంతకాలం అప్పులు తెచ్చి పనులు చేపట్టాం... ఇప్పటినుండి తమ వల్ల కాదని వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోయినా, ట్రాక్టర్లు డీజిల్ లేకపోయినా, మోటారు రిపేర్లు వచ్చిన, పైపులైను లీకేజీలు, వాటర్ పైప్ లైన్ లీకేజీ నిర్మాణాలు, కార్యదర్శులు చేపట్టకపోతే వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ఇంతకాలం కార్యదర్శులు సొంతంగా ఖర్చులు వేసిన ఖర్చులు తిరిగి రాకపోగా నగదు చెల్లించకుండా సామాగ్రిని షాపు నిర్వాహకులకు ఇచ్చేందుకు నిరాకరిస్తుండడంతో పనులు అన్ని నిలిచే పరిస్థితులు నెలకొన్నాయి.

2లో..

## ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి విద్యార్థులు పరీక్షల ముందు ప్రశాంతంగా ఉండి ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ విజ్ఞప్తి చేశారు.పిట్లం మండల



కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానాన్ని ఆయన పరిశీలించి ఐ ఎఫ్ పి ప్యానల్ పై బాల్య వివాహాల అనర్థాలు అన్న అంశం పై పోస్టర్ ను తయారు చేయించారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమం లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,జిల్లా విద్యాశాఖాధికారి రాజు, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి శ్రీ దేవి సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిరుపయోగం.. క్రీడా ప్రాంగణం



**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం చిక్లీ గ్రామానికీ చెందిన క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా ఉంది, గ్రామానికీ దూరంగా ఉండటంతో పాటు మైదానంలో క్రీడలకు సంబంధించిన పరికరాలు,సరైన వసతులు లేక నిరుపయోగంగా ఉంది. ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి సరైన వసతులు కల్పించి క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక యువత కోరుతున్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుంది

### - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, MT సెక్షన్ , ఎస్కార్ట్ , PSOs, BD టీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది అధికారులతో జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర జిల్లా పోలీస్ కార్యాలయం లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది సమ స్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్ల ప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పిపోలీస్ స్పెషల్ పార్టీ, MTసెక్షన్ , ఎస్కార్ట్ , PSOs, BDటీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలను, వినతులను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతులను, సమస్యలను వెంటనే పరిష్కరించే విధముగా కృషిచ ేస్తాను అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణ లో సాయ ుధ దళ పోలీస్ పాత్ర కీలకం అని, జిల్లా లో సాయు ధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృ ప్తికరంగా ఉన్నాయని అన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడం తో పాటు ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సంక్షేమం పై కూడా దృష్టి పెట్టాలని అన్నా రు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజు వ్యాయామం, యోగ చేయడం అలవర్చు కోవాలని సూచించారు .పోలీస్ శాఖలో పనిచేసే(మిగతా 2లో)



# నిధుల కొరత... పంచాయతీలు వెలవెల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వని కేంద్రం ప్రతి గ్రామపంచాయతీ కి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుంది. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావాల్సి ఉంది. పంచాయతీల్లో పాలకవర్గాలు లేనందున నిధులు విడుదల చేయలేమంటూ కేంద్రం చేతులెత్తేసింది. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కేంద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉండేవి కానీ ఆవేమి లేక ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పేరుకుపోతున్నాయి ఒక్కో అధికారికి మూడు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది..

**సర్పంచులు పదవీ కాలం ముగిసీ 13 నెలలు...**

ధ్వంసమైన రోడ్లు, మంచినీటి పైపులైన్లు, వీధిలైట్ల మరమ్మతులు నూతన అభివృద్ధి పనులను చేపట్టకపోవడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి 13 నెలలు అయినా ఇంతవరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. దాంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది ఫలితంగా స్థానికంగా పంచాయతీ సెక్రటరీలపైనే మొత్తం భారం పడుతున్నది. అభివృద్ధి పనులు పడకేశాయి మరమ్మత్తులు అటకెక్కాయి. ఎప్పుడు చూసిన గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక అధికారులు, కార్య దర్శులు ఉండక పోవడం తో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఎప్పుడు చూసిన తాళాలు వేసి ఉంటున్నాయి. ఎంపిడివో లేకపోవడం, ఇంచార్జి ఎంపీడీఓ ఎప్పుడు వస్తున్నారో ఎవరికీ తెలియదు. దీంతో మండలం లో ప్రత్యేక ప్రాలన పడకేసింది.

**అప్పుల పాలవుతున్న కార్యదర్శులు**

మండలంలోని గ్రామాలలో డ్రైనేజీ నిర్మాణం మంచినీటి పైపులైన్లు రోడ్లు కొన్ని గ్రామాల్లో వీధిలైట్ల మరమ్మత్తులను చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను పడుతున్నారు. ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమకావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. 13 నెలలుగా పంచాయతీలు ప్రత్యేక అధికారులు పాలనలో ఉండగా ప్రభుత్వం నుండి నిధులురాకపోవడంతో పల్లెలలో సమస్యలు పేరుకు పోతుడడంతో చేసేదేమీ లేక అప్పులు చేసి పైపులైన్ల లీకేజీలు బోర్ల మరమ్మతు చేయిస్తున్నారు.

# భరోసా' కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ..

**- మహిళలకు అండగా భరోసా కేంద్రం - తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి**

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ గారు అన్నారు. వడ్లురు రోడ్డు కు గ్రీన్ హోమ్ లో గల భవనంలో వున్న భరోసా సెంటర్ ను జిల్లా ఎస్పి సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, పోలీసులు సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు



రాగానే సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన ఎస్పి గారు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహ రెడ్డి గారు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, భరోసా సెంటర్ యస్ఐ జ్యోతి, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%)24 చెక్కులను దాదాపు 20 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ఈరోజు దాదాపు 24 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం. రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం.మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జమీల్ హైమద్, పంపరి శ్రీనివాస్, షేరు, కారంగుల అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# యజ్ఞంలో పాల్గొన్న పాట్నా హైకోర్టు జడ్జి...!

**సూర్య ఎల్లారెడ్డి.**



పాట్నా హైకోర్టు జడ్జి అనూపమ చక్రవర్తి శనివారం తన బంధువులు అయిన ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి స్వగృహంలో జరిగిన యజ్ఞంలో పాల్గొన్నారు . అంతకుముందు పూజా కార్యక్రమాలలో పాల్గొని వివిధ అభిషేకాలు,అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమెతో పాటు నిజామాబాద్ జిల్లా జడ్జి , ఎల్లారెడ్డి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు ఆమెకు ప్రతిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఇన్చార్జి తహసిల్దార్ చరణ్ సింగ్, సిఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, గిర్దవార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రం లోనీ ఎర్ర మన్ను కుచ్చ కు చెందిన సిత్తరి బాలకృష్ణ 28 స్క్రాప్ బిజినెస్ చేసుకుంటూ బతుకు వెళ్లి తీసుకునేవాడు, బిజినెస్ మంచిగా నడపడానికి గత కొన్ని రోజుల నుండి బాలకృష్ణ అప్పులు చేయగా అప్పుల భారం అధికమై అప్పులు చెల్లించలేక జీవితంపై విరక్తి చెంది రామలింగం భావి వద్ద వేపచెట్టుకు ఉరి వేసుకున్నాడని మృతునికి ఇద్దరు కుమారులు, ఈ విషయమై బాలకృష్ణ తండ్రి కాశిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపినారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లపుడు కృషి చేస్తుంది

(మొదటి పేజి తరువాయి)

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. నిరంతరం విధులలో ఉండే సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. సిబ్బందికి విధులలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని వారిపై ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా అధికారులకు ఎస్పి గారు పలు ఆదేశాలు జారీ చేశారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజలలో పోలీస్ శాఖ కు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా కృషి చెయ్యాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్, లోన్ ఆప్స్ జోలికి వెళ్లకూడదని, గుర్తు తెలియని మొబైల్ నెంబర్ నుండి ఓటిపి గాని, కాల్స్ వస్తే వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని సిబ్బందికి తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు అన్నిరకాలుగా,అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహ రెడ్డి సాయుధ దళ డి.ఎస్పి యాకూబ్ రెడ్డి, ఆర్ఐ సంతోష్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, సాయుధ దళ అధికారులుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే, దాన్ పాల్ సూర్యనారాయణ.

**సూర్య - మోపాల్**



నిజమాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పోతరాజ్ సాయి చైతన్య ను శనివారం రోజున అయన కార్యాలయంలో నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దానన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతలు అదుపు చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని సూసించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న డ్రగ్స్, గంజాయి, మారక ద్రవ్యలపైన ఉక్కు పాదం మోపి యువతను వాటి బారిన పడకుండా రక్షించాలని అన్నారు. మారక ద్రవ్యలపైన పోలీస్ శాఖ వారు కళాశాల విద్యార్థులతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూశించారు,నగరంలో వరుస దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఆటో, బైక్ దొంగతనాలు అరికట్టి ప్రజలను రక్షణంగా నిలవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య, ఫుట్ పాత్ కబ్జాలు, అక్రమ భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. జిల్లా అభివృద్ధి లా అండ్ ఆర్డర్ కాపాడటంలో పోలీస్ శాఖ వారు తీసుకునే ప్రతి అంశంలో ఎమ్మెల్యే గా తన మద్దతు ఎల్లప్పుదు ఉంటుందని తెలియ జేశారు. ఎమ్మెల్య్ చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు శాంతి యూత వాతావరణాన్ని అందించడానికి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటూ, మీ సహకారాన్ని కూడ తీసుకుంటామని ఎమ్మెల్యే తో అన్నారు.

# ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- అధ్యక్షులు రమేష్ బాబు**

**సూర్య- నవీపేట్:**

ఈనెల 17, 18 తేదీలలో జిల్లా కేంద్రంలో గల పాత కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడి సమస్యలపై జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్స్ తో శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత సంవత్సరం 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్ లను రిటైర్మెంట్ చేసినప్పటికీ నిధుల లేమి పేరుతో ఇప్పటికీ పదవి విరమణ చేసిన టీచర్లకు హెల్పర్లకు సర్వీస్ బెనిఫిట్స్ కింద చెల్లిస్తామన్న బెనిఫిట్స్ చెల్లించలేదని, అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని, రానున్న కేంద్ర బడ్జెట్ లో ఐసిడిఎస్ శాఖకు సరిపడ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, డిచ్ పల్లి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శివ రాజమ్మ అంగన్వాడీ టీచర్ లు సుజాత, మాధవి, శృతిమా, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# సర్కారు బడులలో ఏఐ విద్యకు నేటి నుంచి శ్రీకారం

## - మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్

**సూర్య బాల్కొండ**

పాఠశాల విద్యలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర సర్కారు శ్రీకారం చుట్టింది మరింత నాణ్యమైన ప్రమాణాలతో పాఠశాల విద్యను విద్యార్థులకు అందించడానికి ఏఐఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది కార్పొరేట్ స్థాయికి దీటుగా అందులో భాగంగా ఈరోజు చిట్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో, కిసాన్ నగర్ లోని కిషన్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుబీర్ శ్రీనివాస్ ప్రారంభించారు విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యసన పద్ధతులను సాంకేతిక ప్రమాణాల పెంపునకు ఏ ఐ క్లాసెస్ ఎంతో



దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులలో వ్యక్తిగత స్థాయిలో విద్యా ప్రమాణాలను అభ్యస సామర్థ్యాలను ఈ విధానం ద్వారా మరింతగా మెరుగుపరచవచ్చునని, విద్యార్థులలో ఉన్న అభ్యసన లోపాలను గుర్తించి వాటిని సవరించ డానికి చర్యలు చేపట్టవచ్చునని మండల విద్యా శాఖ అధికారి ఒక ప్రకటనలు తెలియజే శారు సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతంగా ఉపయోగి ంచడానికి డిజిటల్ పద్ధతులపై పూర్తిస్థాయిలో ఇదివరకే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు ఈ పద్ధతి ద్వారా విద్యార్థులలో విద్యార్థులు ఏ అంశాలలోవెనుకబడి ఉన్నారో గుర్తించి విద్యార్థుల్లో చదవడం రాయడం లెక్కలు చేయడం వంటి సామర్థ్యాలను పెంపొందించడానికి ఏఐ ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు వారి సామర్థ్యా లని మరింత మెరుగుపరిచే విధానంలో ఏఐ ఉపయోగపడుతుందని ఇంతకుముందు ప్రాథమిక విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాల పెంపునకు ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం ఇప్పుడు మరోసారి విద్యార్థుల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి ఇదంతా దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**సూర్య బోధన్**

మార్చ్ 15వ తేదీ శనివారం నాడు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ మండలం బర్దిపూర్ గ్రామం లండాపూర్ గ్రామాలలో సంతకాల సేకరణ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్టీఆర్ ది నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యే శాల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ మండల పరిషత్ జిల్లా పరిషత్‌లో వికలాంగులకు నామినేట్ చేయాలని కోరుతూ ప్రతి దాంట్లో ఒక మహిళ ఒక పురుషుడికి నామినేట్ చేయడానికి



వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగులకు జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర జనాభాలో 12 శాతం మిత్రులందరికీ గ్రామపంచాయతీలలో 2538 మంది సభ్యులు మున్సిపాలిటీలలో 260 మంది సభ్యులు కార్పొరేషన్ లో 26 మంది మండల పరిషత్తులలో ఒకవైౖ80 మంది జిల్లా పరిషత్ లో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయి, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా 26,968 మంది నామినేట్ చేసే అవకాశం ఉంది. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే స్థానిక సంస్థలలో వికలాంగులకు నామినేట్ ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలను ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బోధన్ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, సుంకర పోశెట్టి, బోయ లచ్చయ్య, దాసరి వాసు, సాయిలు, లక్ష్మి, నరేందర్, రాములు, ఎల్లయ్య, నాగయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఆర్ఎస్ఎస్ నగర శాఖల సంగమం

**సూర్య - మోపాల్**



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆదివారం ఇందూర్ నగర శాఖల సంగమం నిర్వహిస్తున్నట్లు నగర కార్యవహా ఆర్గుల సత్యం తెలిపారు. మొత్తం 56 శాఖల ప్రతినిధులు సంగమంలో పాల్గొంటారని పెర్కొన్నారు. కార్యక్రమం జిల్లా కేంద్రలోని గిరి రాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 7 గంటలకు ఉంటుందని తెలిపారు. కావున కార్యకర్తలు, హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# పైలేరియా వ్యాధి పై అవగాహన సదస్సు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని గాంధీ విగ్రహం వద్ద పైలేరియా వ్యాధిపై అవగాహన సదస్సును ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈ సంద ర్భంగా పైలేరియా లక్షణాలు వాపు నొప్పి బోధకాలు అందత్వము ఉంటాయని అవి వచ్చినప్పుడు దవాఖాన సంప్రదించినట్లయితే సరైన మందులను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. పైలేరియా వ్యాధి క్యూలెక్స్ రకం దోమ కొట్టడం వల్ల వస్తుందని తెలిపారు. ఈ దోమలోని మైక్రో పైలేరియా క్రీములు మన శరీరంలో ప్రవేశించి లింపు నారాల్లో పెరిగే పెద్ద అవుతాయని అన్నారు. ఆసుపత్రిలోని పైలేరియా వ్యాధి నిర్ధారించడానికి రక్తపరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాల్యంలో సంక్రమిస్తే యుక్త వయసులో పూర్తి స్వభావం కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

## -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బట్ట వెంకట్ రాములు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిరసన కార్యక్రమాలు కామారెడ్డి లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగినవి శనివారం రోజున ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బట్ట వెంకట్ రాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే వరకు గ్రూప్ వన్ గ్రూప్ టూ ఉద్యోగాలు వేయరాదని చట్టబద్ధత కల్పించిన తర్వాత నోటిఫికేషన్ ఇవ్వాలని చేయాలని. మాట్లాడారు మేమంతా మాకు అంత చేయాలని వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేయకుండా మీరు అసెంబ్లీలో మాట ఇచ్చిన మాట నిలుపుకోవాలని కామారెడ్డి జిల్లా తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సుత్తి గారి లక్ష్మి రామారెడ్డి మండల అధ్యక్షుడు రాజ నరసయ్య రామారెడ్డి మండల మహిళా అధ్యక్షు రాలు లావణ్య లింగంపేట మండలం నాయకులు భూపతి లెగ్గిర రాజు గణేష్ శైలాష్ పురుషోత్త ం దర్శన్ దుబ్బాక లింబాద్రి విజయ్ నవీన్ గణేష్ భూమయ్య బుచ్చయ్య నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు వైద్య సంపత్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, సుభాన్ రెడ్డి, శేఖర్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రులలో శాస్త్ర చికిత్సలు చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేసే బాధ్యత తనపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ లబ్ధిదారులు ఉన్నారు

# యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, మండల కేంద్రానికి చెందిన జీడి మెట్ల సిఐ గడ్డం మల్లేష్ చెప్పారు. ఇటీవల ఉత్తమ పోలీసింగ్ విధానంలో జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న గడ్డం మల్లేష్ ను ఓడిఎఫ్ ఉద్యోగి దుబ్బయ్య, మండల కేంద్రానికి చెందిన బోందుగుల సంతోష్ లు శనివారం జీడిమెట్లలోని సర్కిల్ కార్యాలయంలో గడ్డం మల్లేష్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దుబ్బయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఎదిగి పది మందికి ఆదర్శంగా నిలిచి పట్టణానికే మంచి పేరు తీసుకువచ్చిన గడ్డం మల్లేష్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు

# బాధిత కుటుంబానికి గౌడ సంఘం చేయూత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లరెడ్డి గ్రామానికి చెందిన కొలుపుల రాజశేఖర్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందగా. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న గ్రామ గౌడ సంఘ సభ్యులు శనివారం తమవంతుగా 5 వేల రూపాయల నగదును మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివార్ లో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు, కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో పుణ్యాహ వచనం, మాతృకానంది, అంకురార్పణం, అఖండ దీపారాధన, స్వామివారికి రుద్రాభిషేకం, మాతా భువనేశ్వరి దేవికి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న సిద్ధగిరి సమాధి వద్దకు ఊరేగింపుగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ తెలిపారు

# అటవీ ప్రాంతంలో దాడి - రూ. 4 లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

**సూర్య - మోపాల్**

ఓ వ్యక్తి పై అటవీ ప్రాంతంలో దాడి చేసి నగదు ఎత్తికెళ్లిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మోపాల్ మండల్, నడిమి తాండకు చెందిన నరేష్ (35) కొద్ది రోజుల క్రిందట గంధారి మండలం, చద్మల్ తాండకు, చెందిన తన బంధువు వద్ద రూ. 4 లక్షలు అప్పుగా తీసుకున్నారు తిరిగి ఇచ్చేందుకు వాహనం పై వెళ్ళుతుండగా, మంచిప్ప అటవీ ప్రాంతంలో వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలి యని దుండగులు తలపై కొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. నరేష్ ఘటన స్థలం నుంచి పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకొని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ఓ, యాదగిరి గౌడ్ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మూడవ సభలను విజయవంతం చేయండి

## – భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్న

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా సిపిఐ కార్యాలయంలో.... తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. AIKS ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు తేదీ ఈ నెల 25 26 27 రోజులలో బిఎల్ఎన్ గార్డెన్ మాధవ నగర్ నిజాంబాద్ లో నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర్ భూమన్న అన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రైతు సంఘం అనుబంధ సంఘం అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11 లక్నోలో స్థాపించబడిందని జీసస్ స్వసంత్రం సాధనకు బ్రిటీష్ సామ్రాజవాదుల సృష్టించబడిన జమిందార్ విధానాన్ని రద్దు చేయాలని దున్నేవారికి భూమి ఇవ్వాలని రైతు రుణాలను రద్దు చేయాలని పంటలకు గిటపాడు ధర కల్పించాలని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకది రద్దుకై భూసంజ వ్యవస్థ రద్దుకై జమీందారుల విధానాన్ని నిజం నిరంకుషాన్ని పాలనను తుది ముట్టించడానికి జరిగిన విరోచిత రైతాంగ సాయుధ పోరాటంలో ముందు వరుస లో వేయించిన వీరులు రావి నారాయణ రెడ్డి ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి రైతుల సమస్యలపై పరిష్కారానికి తాటి నుండి నేటి వరకు



నిరంతరంగా పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర సంఘం వారి స్ఫూర్తితో నిజాంబాద్ పట్టణంలో రాష్ట్ర మూడోమాసభలు నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా డాక్టర్ స్వాములత కమిటీ సూచనల మేరకు పంటలకు అయ్యే ఖర్చు అదనంగా జోడించి 50% మద్దతు ధర ఉదయించాలని అలాగే రైతు రుణమాఫీ చేయాలని రైతు వ్యతిరేక 3 కేంద్ర వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని సుదీర్ఘంగా 16 నెలల పాటు నిరంతరం ఢిల్లీలో సరిహద్దుల్లో మూసివేసి చలిలో ఎండలో సాగించిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వము మూడు చట్టాలను రద్దు చేయడం జరిగింది. ఈ రైతుల ఘనవిజయం మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయిస్తామని ప్రధానమంత్రి రాతపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగింది ఇప్పటికీ మూడు సంవత్సరాల అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేని కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర గ్యారెంటీ చట్టము చట్టం చేయాలని ఉద్యమాలను రైతులు నిరంతరం కొనసాగిస్తారని ఆయన అన్నారు రైతులు చేస్తున్న డిమాండ్ల పట్ల నేటికీ కేంద్ర ప్రభుత్వము ఇటీవల కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని సైదా పత్రము దీని ప్రకారము ప్రస్తుతం ఉన్న ప్రభుత్వము మార్కెట్ యార్డ్ స్థానంలో ప్రైవేటు మార్కెట్లో ఏర్పాటు చేయుటకు ఇస్తున్నారు ఇది రైతు వ్యతిరేక చర్య విధానాన్ని విరమించుకోవాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయ దానికి రైతులకు ప్రజలకు వ్యతిరేకమైన కొత్త వ్యవసాయ ముసాయిదా రద్దు చేయాలని పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాల ని రుణమాఫీ పంట బీమా రైతు భరోసా పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే కౌలు రైతులకు గుర్తించి రుణా అర్హత కార్డ్ ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని ఎడిబేళ్ల కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్న నిజాంబాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అడ్డంకి రాజేశ్వర్ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్ కామారెడ్డి తెలంగాణ రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం దేవయ్య మల్లేష్ నరసయ్య బాలరాజు ఈశ్వర్ సాయిలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీకి తగిన ప్రాధాన్యం కల్పించాలి..

## - యువ నాయకులు

**సూర్య రాజంపేట**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నేత షబ్బీర్ అలీకి ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు హన్మల రామ్ కుమార్ కోరారు. శనివారం కామారెడ్డి మండలం లోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. షబ్బీర్ అలీ గత 45 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అహర్నిశలు సేవలు అందించారని, తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం హయాంలో కూడా ప్రజా సమస్యలపై ఉద్యమించారని అన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎనలేని కృషి చేశారని, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ఎంతో శ్రమించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి అత్యం త అంకితభావంతో పని చేసిన షబ్బీర్ అలీని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూ డదని, ఆయనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రామ్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి, కేబినెట్‌లో స్థానం కల్పించాలి అని అన్నారు. షబ్బీర్ అలీ అనుభవం ప్రభు త్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆయన మార్గదర్శ కత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హన్మల రామ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నదని, అందులో భాగంగా పార్టీకి నిస్వార్థంగా పని చేసిన వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. షబ్బీర్ అలీని మంత్రి పదవికి మద్దతుగా జిల్లా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ప్రభుత్వాన్ని కోరాలని పిలుపునిచ్చారు..

# అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్ మరియు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పిట్లం అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ పిల్లలతో ముచ్చటించడం జరిగింది అదేవిధంగా బెనిఫిషరీస్ తల్లిదండ్రులతో మాట్లాడి వాళ్ళ పిల్లలకి అందుతున్నటువంటి పౌష్టికాహారం గురించి ఆరా తీయడం జరిగింది. పిల్లలు బలంగా తయారవులంటే అంగన్వాడీలో ఇస్తున్న పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు అంగన్వాడికి వచ్చి తీసుకోవాల్సిందిగా, మామ్ లో ఉన్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ఎన్ఆర్సి కి వెళ్లాల్సిందిగా తెలిపి వారికి కావలసిన అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది అని వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసింది చెప్పడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు బాన్సువాడ సిడిపిఓ సూపర్వైజర్ మరియు జిల్లా మండలాధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

## మరియు సైబర్ క్రైమ్స్ పైన అవగాహనా కార్యక్రమం

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రం లోని హాసకొత్తూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ సంఘంలో శనివారం రోజున స్థానిక ఎస్సై జి.అనిల్ రెడ్డి గ్రామంలోని సీసీ కెమెరాలు మరియు సైబర్ క్రైమ్స్ గురించి ప్రత్యేక అవగాహనా కార్యాక్రమంలో భాగంగా ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మన సొంత గ్రామంలో చౌరస్తాల వద్ద మంచి టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కెమెరాల వల్ల దొంగతనలు మరియు ఎలాంటి అవంచా నియా ఘటనలను జారుకుండా అరికట్టవచ్చు అని గ్రామ ప్రజలు కూడా ఎలాంటి భయందోళన లేకుండా ఉంటారు అని ఏ దొంగతనం జరిగిన త్వరగా దొంగలను పట్టుకోవచ్చు అని ఎస్సై అనిల్ రెడ్డి సూచించారు, మరియు ఈ మధ్యలో కాలంలో సైబర్ క్రైమ్స్ వలలో యువకులు చాలా మోసపోతున్నారని తెలియని నంబర్స్ కానీ ఇతరా యాప్ ద్వారా లోన్స్ ఇస్తామని కాల్స్ వస్తే లిఫ్ట్ చేయద్దు యాప్స్ క్లిక్ చెయ్యదు అని వాటికీ దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ సందర్బంగా కార్యక్రమం అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దర్పల్లి సతీష్, సెక్రటరీ గడ్డం వినోద్, మేకల క్రాంతి, మనోజ్, పృథ్వీరాజ్,శ్రీను, కిషన్ గౌడ్, లక్ష్మి నారాయణ,వెంకట్ మేస్త్రి గ్రామ కమిటీ సభ్యులు మరియు గ్రామ సీనియర్ నాయకులు పడిగేలా ప్రవీణ్, రేవతి గంగాధర్, మాజీ ఎంపీటీసీ మహేష్,బద్దం రవి నరేష్ గ్రామ పంచాయతీ సెక్రటరీ నరసయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## -మండల పరిషత్ అధికారి భాను ప్రకాష్..

**సూర్యా. బీర్కూర్.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని బీర్కూరు మండల గ్రామస్తులకు మండల పరిషత్ అధికారి భాను ప్రకాష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ రుసుమును 25 శాతం వరకు తగ్గింపుతో ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడం కొరకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భవిషత్తులో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్లాట్ల యజమానులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మెహబూబ్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# దాతల సహకారంతో పాఠశాలకు పూర్వ వైభవం

## - జిల్లా విద్యాధికారి రాజు

**సూర్య,లింగంపేట్**



దాతల సహకారంతో పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని జిల్లా విద్యాధికారి రాజు పేర్కొన్నారు. శనివారం లింగంపేట్ మండలం లోని పరుమల్ల ప్రాథమిక పాఠశాలను విద్య అధికారితో పాటు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి,బృందం సభ్యులు చాప్టర్ మెంబర్ డాక్టర్ వాణి,సునీల్ కుమార్, సందర్శించి పాఠశాల స్థితిగతుల విద్య వ్యవస్థ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గదులు శిథిల వ్యవస్థ చేరుకోవడంతో పాత పాఠశాలల భవనాన్ని పైకప్పులు తీసేసి మళ్లీ గోడలు కట్టి రెండు తరగతి గదులు మార్చడానికి తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం బృందం సభ్యులు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ శిథిలవస్థకు చేరుకున్న పాఠశాల గదుల పునర్నిర్మాణ కొరకు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం బృందం సభ్యులను పలువురు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యా వ్యవస్థను పూర్వ వైభవం తీసుకురావడానికి కార్పొరేషన్ విద్యా వ్యవస్థను అందించడానికి దాతలు ముందుకు రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం వారిని శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ వేణు శర్మ,యూనియన్ జిల్లా అధ్యక్షులు రాములు, మండల విద్యాధికారి షౌకత్ అలీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్,ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సిద్ధవ్వ, ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

## -మండల విద్యాధికారి షౌకత్ అలీ

**సూర్య,లింగంపేట్**



ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం కచ్చితంగా అవసరమని మండల విద్యాధికారి షౌకత్ అలీ అన్నారు. శనివారం లింగంపేట మండలంలోని శెట్పల్లి ఉన్నత పాఠశాలలో ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరస్ లో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏఎక్స్ఎల్ అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మాథ్స్ లెర్నింగ్ ల్యాబ్ ని మండల విద్యాధికారి శ్రీ షౌకత్ ఆలీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాల కాంపౌండ్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల శెట్పల్లి విద్యార్థులకు సబ్జెక్టు వారీగా వెనుకబడిన కనీస సామర్థ్యాలు రాని వారికి కంప్యూటర్ పైన అవగాహన పెంచుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీని పరిచయం చేస్తూ తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టు పైన వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం వారి సామర్థ్యాలకు తగ్గట్టు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్సెల దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు కంప్యూటర్ పైన అవగాహన వచ్చి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీలో అలాగే సబ్జెక్టులలో తోడ్పాటు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుధా,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల రాష్ట్ర రిసోర్స్ పర్సన్ అఖిల్, ఉపాధ్యాయులు రవి, ప్రదీప్, రాములు, హరికిషన్, సర్దార్, మంగమ్మ, ప్రవీణ్, అశోక్, సంతోష్, రాజేష్,అనురాధ,సిఆర్పి రాజు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అవసరం

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వన్ పేర్కొన్నారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధ ఆధారిత ఎఫ్ ఎల్ ఎన్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన తల్లిదండ్రులకు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ విద్యార్థులకు సులభంగా మౌలిక భాషా గణిత సామర్థ్యాలను సాధించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తమకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టరు కిరణ్మయి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారులు తిరుపతి రెడ్డి, అమర్ సింగ్, ప్రధానోపాధ్యాయులు రామచందర్, కాల్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాచాపూర్ గ్రామం లో కార్మికుల సభ్యత్వం కార్య క్రమం నమోదు

## - ప్రారంభించిన భవన నిర్మాణ కార్మిక నాయకుడు మర్రు సాయిబాబా

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని మాచాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి మండల కమిటీ ఆధ్వర్యంలో. సభ్యత తో పాటు లేబర్ కార్డు పామ్ అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం. ఎల్లారెడ్డి మండల కమిటీ.అధ్యక్షులు మర్లు సాయిబాబు. మాట్లాడుతూ కార్మికులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలి అని అన్నారు కార్మికులు ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు చేసుకోవాలి మాట్లాడుతూ,పెద్ద మేడలు కట్టిన గాని కార్మికుల బతుకులు మారడం ,లేదనీ అన్నారు, ప్రభుత్వం కార్మికుల కొరకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ద్వారా



నిజమైన భవనకార్మికులకు 100% సబ్సిడీతో ప్రభుత్వం.ఆదుకోవాలి. ప్రభుత్వం నూతనంగా నిర్మించే భవనాలకు శిలపలకాలలో తాపీమేస్త్రి పేరు పెట్టాలి అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన కార్మికులకు ప్రతి మండలంలో.500 గజాలస్థలం ఇచ్చి కార్మికుల కొరకు. కమిటీ హాల్. నిర్మించాలని ప్రభుత్వానికి కోరుతున్నాం వెల్ఫేర్ బోర్డు ద్వారా. సంక్షేమ పథకాలు.నిజమైన కార్మికులకు మాత్రమే బెనిఫిట్ త్వరగా. అందాలి.అధికారులు సర్వే చేసి బోకస్.కార్డులు ఉంటే వెంటనే తొలగించాలి మధ్యవర్తులు బోకస్ కార్డులు బెనిఫిట్. చేసి.ఉంటే. చట్టపరంగా శిక్షించాలి.అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దరెడ్డి భవన కార్మికులు హల్రా దేవదాస్ . బైరం విజయరావు ,ఎం సాయిలు. కుమ్మరి దేవయ్య. కుమ్మరి బాబు. కొండా శ్రీధర్ . కుమ్మరి నారాయణ.తదితరులు పాల్గొన్నారు

# కుస్తీ విజేత మహారాష్ట్ర

## - రసవత్తరంగా సాగిన కుస్తీ పోటీలు

**సూర్యలింగంపేట్**



లింగంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన కుస్తీ పోటీలో మహారాష్ట్రకు చెందిన మంజ నాగరాజు నాయక్ విజేతగా నిలిచినట్లు గ్రామస్తులు తెలిపారు.శనివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు కొనసాగాయి. మధ్యాహ్నం నుడి మొదలుకొని రెండు తులాల వెండి కడియం వరకు కుస్తీ పోటీలను నిర్వహించారు.కుస్తీ పోటీలో రసవత్తరంగా జరిగాయి కుస్తీ పోటీలను ప్రజలు ఆసక్తితో తిలకించారు.విజేతలకు రెండు తులాల వెండి కడియాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అందజేశారు.

# హోళి వేడుకల్లో విషాదం.. స్నానానికి వెళ్లి మృతి

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం చిన్నాపూర్ గ్రామంలో పండగ పుట విషాదం నెలకొంది.హోళి సందర్భంగా అప్పటి వరకు రంగులు చల్లుకొని ఆనందంగా గడిపిన ఓ వ్యక్తి స్నానానికి చెరువులో దిగి మృతి చెందాడు.మాక్లూర్ ఎస్ఐ కథనం ప్రకారం చిన్నాపూర్ గ్రామానికీ చెందిన గోగుల సాయిలు (30)హోళి వేడుకల్లో మిత్రులతో కలిసి పాల్గొన్నాడు.అనంతరం మిత్రులతో కలసి గ్రామంలో గల చెరువులో స్నానానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు మునిగిపోయాడు.శనివారం శవమై నీటిపై తేలాడు.పంచినమా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతిని భార్య గోగుల గంగు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - అధ్యక్షులు రమేష్ బాబు

**సూర్య- నవీపేట్:**

ఈనెల 17, 18 తేదీలలో జిల్లా కేంద్రంలో గల పాత కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడి సమస్యలపై జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్స్ తో శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత సంవత్సరం 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్ లను రిటైర్మెంట్ చేసినప్పటికీ నిధుల లేమి పేరుతో ఇప్పటికీ పదవి విరమణ చేసిన టీచర్లకు హెల్పర్లకు సర్వీస్ బెనిఫిట్స్ కింద చెల్లిస్తామన్న బెనిఫిట్స్ చెల్లించలేదని, అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని, రానున్న కేంద్ర బడ్జెట్ లో ఐసిడిఎస్ శాఖకు సరిపడ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, డిచ్ పల్లి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శివ రాజమ్మ అంగన్వాడీ టీచర్ లు సుజాత, మాధవి, శృతిమా, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# యజ్ఞంలో పాల్గొన్న పాట్నా హైకోర్టు జడ్జి...!

**సూర్య ఎల్లారెడ్డి.**

పాట్నా హైకోర్టు జడ్జి అనూపమ చక్రవర్తి శనివారం తన బంధువులు అయిన ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి స్వగృహంలో జరిగిన యజ్ఞంలో పాల్గొన్నారు . అంతకుముందు పూజా కార్యక్రమాలలో పాల్గొని వివిధ అభిషేకాలు,అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమెతో పాటు నిజామాబాద్ జిల్లా జడ్జి , ఎల్లారెడ్డి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు ఆమెకు ప్రతిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఇన్చార్జి తహసిల్దార్ చరణ్ సింగ్, సిఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, గిర్దవార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

## - కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోనీ ఎర్ర మన్ను కుచ్చ కు చెందిన సిత్తరి బాలకృష్ణ 28 స్క్రాప్ బిజినెస్ చేసుకుంటూ బతుకు వెళ్లి తీసుకునేవాడు, బిజినెస్ మంచిగా నడపడానికి గత కొన్ని రోజుల నుండి బాలకృష్ణ అప్పులు చేయగా అప్పుల భారం అధికమై అప్పులు చెల్లించలేక జీవితంపై విరక్తి చెంది రామలింగం భావి వద్ద వేపచెట్టుకు ఉరి వేసుకున్నాడని మృతునికి ఇద్దరు కుమారులు, ఈ విషయమై బాలకృష్ణ తండ్రి కాశిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపినారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%)24 చెక్కులను దాదాపు 20 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ఈరోజు దాదాపు 24 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుం టామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం. రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం.మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జమీల్ హైమద్, పంపరి శ్రీనివాస్, షేరు, కారంగుల అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఉపాధి హామీ నిధుల ద్వారా సిసి రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య, నాగిరెడ్డిపేట్**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో మండలంలోని తాండూర్, మెల్ల కుంట తండా గ్రామాలలో శనివారం నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. 15 లక్షల రూపాయల నిధులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంజూరు చేయించగా, తాండూరు గ్రామంలో నూతన సిసి రోడ్డు పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాగే మెల్లకుంట తండాలో ఐదు లక్షల రూపాయల నీరుతో శిష్యుడు నిర్మాణ పనులు ప్రారంభించి నట్లు, అట్టి నిధులతో మెల్ల కుంట తండా పరిధిలోని మహాదేవుని గడ్డ తండాలో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్ రాం నాయక్ తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గ్రామాల అభివృద్దే ధ్యేయంగా భావిస్తూ నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 2.60 కోట్ల రూపాయలు,ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 2.0 కోట్ల రూపాయలు అత్యధికంగా మంజూరు చేస్తూ నాగిరెడ్డిపేట మండలం అభివృద్ధి కోసం సహకరిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మండలంలోని ఆయా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింటూ, రమావత్ వస్ రాం, సీనియర్ నాయకులు మునిగేపల్లి సంగయ్య, ప్రభాకర్, వేముల సంగయ్య, సంజీవులు, హనుమంత్ రెడ్డి, సన్నీ,సాయిలు, రవి గౌడ్, మధు, వజ్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ఇందిరమ్మ గృహాలను నిర్మాణ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టర్, కామారెడ్డి శనివారం రోజున నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు నూతన నూతన టెక్నాలజీనితో కంప్యూటర్లను విద్యార్థి విద్యార్థులకు ప్రారంభించినారు. అనంతరం ఎంపీపీ ఆఫీస్ నందు మోడల్ ఇందిరమ్మ గృహాన్ని పర్యవేక్షించినారు. మరియు బంజే పెల్లి జిపి నందు నర్సరీ మరియు పల్లె ప్రకృతి వనము ను పర్యవేక్షించడం జరిగినది జిల్లా కలెక్టర్ తో పాటు సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆర్డిఓ ఎమ్మార్వో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఏపీఓ

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శనివారం ఏపీఓ నరేందర్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు.గ్రామంలో ఉపాదాని కూలీలు చేపడుతున్న మిని పార్కులేషన్ ట్యాంకు పనులకు కూలీలు ఎంతమంది వచ్చారని హాజరు పరిశీలించారు.300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయలని కూలీలకు అవగాహన కల్పించారు. పని ప్రదేశంలో కూలీలకు నీటి వసతి ఏర్పాటు చేయాలని ఎఫ్ఏ కు సూచించారు. వీరితోపాటు మండలంలోని ముంబాజిపేట్ తాండ, ముంబాజిపేట్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న ఫిష్ పాండ్ పనులను ఇంచార్జ్ ఈసి మస్త్యాల పెద్దరాజు సందర్శించి లేబర్ కు 300 రూపాయలు కూలీ వచ్చే విధంగా పనిచేయాలని కూలీలకు సూచించారు.వీరి వెంట క్షేత్ర సహాయకులు వెంకటేశం,సాయగౌడ్,కూలీలు ఉన్నారు.

